రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే ప్రథమ స్థానం

-మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
-బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, పట్నం నరేందరెడ్డి

**బొంరాస్‌పేట్, అక్టోబర్16, ప్రభాతవార్త ః**
మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి బొంరాస్‌పేట్ మండలం మదన్‌పల్లి గ్రామంలో ఆంజనేయస్వామీ దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థినుండి 20 నుండి 60కోట్ల రూపాయాలకు సీట్లు అమ్ముకోవడానికే పీసీసీ పదవి అని ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి కేవలం వ్యాపార దృక్పథంతోనే రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో సీట్లు అమ్ముకోడానికే 3వందల కోట్ల రూపాయాలతో టీపిసీసీ పదవిని కొనుకున్నాడని అయన సంచలన ఆరోపణలు చేశారు. సీఎం కేసిఆర్ ప్రటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ ప్రకటించిన హామీలను కాపీ కొట్టారు అని టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అయన తిప్పికొట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను భారతదేశం మొత్తం కాపీ కొట్టి అమలు చేస్తున్నారన్నారు. మనకు పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు అక్కడ ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడటం మానుకోవాలని టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి హితవుపలికారు. ఆసరా పెన్షన్లను దశలవారిగా 5వేల రూపాయాలకు పెంపు, నిరుపేద మహిళలకు 3వేలు, 4వందలకే గ్యాస్ సీలిండర్, రైతులకు రైతుబంధు సహాయంను 16వేలకు పెంపు, ఎకరాకు 2 యూరియా బస్తాలు ఉచితం, 50 ఏండ్లు దాటిన రైతకు 2వేల పెన్షన్, కళ్యాణలక్ష్మి సహాయం పెంపు వంటి అనేక పథకాలను సీఎం కేసిఆర్ మ్యానిఫెస్టోలో చేర్చాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యాదగిరి, చాంద్‌పాష, పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి శ్రావణ్ గౌడ్, మాజీ వైస్‌ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటీసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు

**బషీరాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై బషీరాబాద్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన భోగ రాజు వద్ద 11లీటర్లు మద్యం, బాకారం నర్సిరెడ్డి వద్ద ఎనిమిది వేల ఏడువందల అరువై రూపాయల విలువ చేసే మద్యంను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు మద్యంను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



వివరాలు తెలుపుతున్న ఎస్ఐ

# పేదల కోసం పనిచేసేది బిఆర్ఎస్ ప్రభుత్వం

-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది హైదారాబాద్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
పేద, మద్య తరగతి ప్రజల కోసం పనిచేసేది బిఆర్‌ఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమేనని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి సబితారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామ బీజేపీ పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యులు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు వారి అనుచరులతో మంత్రి సబితారెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ప్రజయ్ క్లబ్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజల పార్టీ బిఆర్‌ఎస్ అన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి అండగా నిలబడాలన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో సామాన్యునికి లబ్దిచేకూర్చేదిగా ఉందన్నారు. సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి నెల మహిళలకు 3 వేలు, వంటగ్యాస్ 400 అందించే గొప్ప పథకాలతో పాటు ఆసరా పెన్షన్లు 5016 వరకు పెంపు, వికలాంగుల పెన్షన్ 6వేల వరకు పెంపుతో పాటు రైతుబంధు 16వేలు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల భీమా, సన్నబియ్యంతో రేషన్ బియ్యం తదితర గొప్ప కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరే జర్నలిస్టులకు రూ.15లక్షల నగదు రహిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచితమైన గౌవరం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బిజెపి మాజీ వార్డు సభ్యులు మహేందర్, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు ప్రభాకర్‌లు మాట్లాడుతూ...నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న మంత్రి సబితమ్మకు అండగా నిలబడాలని, పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అద్యక్షులు లక్ష్మయ్య, కౌన్సిలర్లు తేజస్వి, శ్రీకాంత్‌గౌడ, రవి నాయక్, సుమన్, లావణ్యరాజు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపిపి సురేష్, శ్రీనివాస్, నాసర్‌ఖాన్, బషీర్, రాజు, వీరేష్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సబితారెడ్డి.

# వికారాబాద్ జిల్లాకు నీళ్ళు రాకపోవడానికి కారణం కెసిఆర్

-స్థానిక ఎమ్మెల్యే చేతగానితనం వల్లే శాటిలైట్ సిటీ నిధులు వెనక్కు వెళ్ళాయి..
-కేసీఆర్ హుస్నాబాద్ నుంచి ప్రచారం మొదలు పెడితే..తాను వికారాబాద్ నుంచి మొదలు పెట్టా..
-అఖండ మెజార్టీతో జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**వికారాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి అయితే వికారాబాద్ జిల్లా సస్యశ్యామలంగా మారేదని, ఆ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి జిల్లాకు నీళ్ళు రాకుండా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిగుర్లపల్లి మైదానంలో కాంగ్రెస్ విజయభేరి సభను మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు రేవంత్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2 వేల కోట్లతో శాటిలైట్ పనులు స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి కృషితో మంజూరు చేశారని, రూ.150 కోట్లతో పనులు చేయడం జరిగిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేతగాని ఎమ్మెల్యే, చేతగాని ప్రభుత్వ తీరు వల్ల దాదాపు 2 వేల కోట్లు నిధులు వెనక్కువెళ్ళాయని విమర్శించారు. సీఎం కేసీఆర్ హుస్నాబాద్ సెంటిమెంటుగా ప్రచారం మొదలు పెట్టారని, తాను వికారాబాద్ అడ్డాగా ఎన్నికల ప్రచారం మొదలు పెట్టానని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలతో పాటు, చేవెళ్ళలో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులే త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, దేశంలోనే నెంబర్ 1 జూఠా సీఎం కేసీఆర్ అని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దపు మాటలు చెప్ప మళ్ళీ గద్దెనెక్కే ప్రయత్నం చేస్తున్నారని ఉద్ఘాటించారు. కేసీఆర్ అబద్దపు మాటలు నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రి గా పని చేసిన సమయంలో దాదాపు రూ.900 కోట్లతో వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశానని, ఇందులో భాగంగా ప్రతి మండలానికి ఒక మాడల్ స్కూల్, గురుకుల పాఠశాలలు, నియోజకవర్గంలో అన్ని రోడ్లు వేయించడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలు గడిచిన స్థానిక ఎమ్మెల్యే ఆనంద్ రూపాయి నిధులు కూడా తీసుకురాలదని విమర్శించారు. కాగితాలకే వారి నిధులు పరిమితమయ్యాయని ఎద్దేవ చేశారు. డబుల్ డిగ్రీ ఉందంటూ గొప్పలు చెప్పుకొనే ఎమ్మెల్యే ఆనంద్..ప్రజలకు సేవ చేయడం మరిచిపోయారని అన్నారు. నామినేటెడ్ పదవులు, ఇతర రాజకీయ పదవులను అగ్రస్ పెట్టి కోట్లు గడించారని ఆరోపించారు. తన భార్య చని పోయినా..ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎప్పుడు ప్రజల్లోనే ఉంటున్నానని ఉద్ఘాటించారు. 3 ఎకరాల అస్సైన్డ్‌మెంట్ భూమి ఉన్న ఎమ్మెల్యే ..ప్రస్తుతం 300 ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. మరో సారి నియోజకవర్గ ప్రజలు మోసపోవద్దని, చేతిగుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, తాను ఈ ప్రాంతం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా గెలుపొందానని, అదే తీరుగా ప్రసాద్‌కుమార్ ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. తనకు ప్రస్తుతం జహీరాబాద్ నుంచి కాంగ్రెస్ టిక్కెట్టు రావడం జరిగిందని, ఇక్కడ అభివృద్ధి చేసినట్లుగానే జహీరాబాద్ ను సైతం అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జహీరాబాద్ టిక్కెట్టు ఇప్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ, పదవులపై ఆశతో కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, ఎమ్మెల్యే ఆనంద్ ను ఓడగొట్టేందుకే పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. 20 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్‌ను గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బియ్యని మనోహర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ధారాసింగ్, రఘువీరారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.వాహీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషన్‌నాయక్, శ్రీనివాస్, ఇతర నాయకులు రాంచెంద్రారెడ్డి, జె.హన్మంత్‌రెడ్డి, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్‌లో కాంగ్రెస్ విజయభేరి సభలో మాట్లాడుతున్న



హాజరైన ప్రజలు

రుణ మాఫీ కోసం బ్యాంక్ ముందు

# రైతుల ఆందోళన



. బ్యాంక్ ముందు ఆందోళన చేస్తున్న రైతులు.

**షాద్‌నగర్, అక్టోంబర్ 16 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం కనికరించినా.... బ్యాంకులు సహకరించడం లేదంటూ రైతులు ఆందోళన బాట పట్టారు... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద సోమవారం కొందుర్గు మండలంలోని ముట్పూరు, విశ్వనాథ్‌పూర్ తదితర గ్రామాల ప్రజలు రుణమాఫీ కోసం బ్యాంక్ ముందు ఆందోళన చేపట్టారు. బ్యాంక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే తమ రుణ మాఫీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన ఈ బ్యాంకు వారు తమ రుణ మాఫీలను మాఫీ చేయడం లేదని, ఇదేమని అడిగితే ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారని వారు ఆందోళన చేశారు. మిగతా అన్ని బ్యాంక్‌లో రైతులకు రుణ మాఫీలు జరుగుతుంటే ఈ బ్యాంక్ మాత్రం ఏలాంటి రుణమాఫీలు చేయడం లేదని వారు వాపోయారు. సుమారు 2000 మంది రైతులకు ఈ బ్యాంకులో రుణాలు ఉన్నాయని, ప్రభుత్వ రుణ మాఫీ చేయడంలో బ్యాంక్ వారు పూర్తిగా విఫలమయ్యారి, అదే సమయంలో చాలా మంది రైతులను మీ రుణాలు కట్టాలని వేదిస్తున్నారని వారు బాధపడుతూ మీడియాకు వివరించారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, తమ రుణమాఫీలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్



రామలింగేశ్వరస్వామి సన్నిదిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్


**కీసర, అక్టోబరు16, ప్రభాతవార్తః**
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బోగారం సర్పంచ్ సుంకరి కవిత జైహింద్‌రెడ్డి, వార్డు సభ్యులు ముద్దం వెంకటేష్, నర్సంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల ప్రభాకర్, తిమ్మాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు గౌడ్, చీర్యాల గ్రామ శాఖ అధ్యక్షులు మధు, నాయకులు ముత్యాలు, చిక్కుడు రమేష్, మంచాల ప్రవీణ్, రమేష్ ముదిరాజు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో విజృంభించిన దొంగలు

- తాళం వేసిన ఇళ్లే టార్గెట్

-రూ.20వేల నగదు, బంగారు ఉంగరం చోరీ

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో దొంగలు మరో సారి విజృంభించారు. దసరా సెలవులు కావడంతో తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగతనానికి తెగబడ్డారు. అర్ధరాత్రి పట్టణంలోని ఆదర్శ నగర్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉపాధ్యాయుడు విశ్వనాథ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న మరో ఉపాధ్యాయుడు బీమప్ప దసర సెలవులు కావడంతో ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి ఊరికి వెళ్లారు. ఆదివారం రాత్రి దొంగలు ఉపాధ్యాయుడు బీమప్ప ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చోరబడి అర తులం బంగారు ఉంగరంతో పాటు నగదు రూ.20లు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అదేవిదంగా పక్కనే ఉన్న మరో ఇంటి తాళం పగలగొట్టిన దొంగలు అక్కడ ఏమి దొరక్క పోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఇంట్లో చిందర వందరగా పడిఉన్న వస్తువులు

# డీఆర్‌సి సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ భారతీ హోలీకేరి






డీఆర్‌సి సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ భారతి హోలీకేరి, తదితరులు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబార్ అక్టోబర్ 16 ప్రభాతవార్త :**
ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో కలిసి ఎల్.బి.నగర్ నియోజకవర్గానికి సంబంధించిన డీఆర్‌సి సెంటర్‌ను సోమవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణి, ఈవీఎంలను భద్రపరిచారు. స్ట్రాంగ్‌రూమ్ వంటి వాటికి అనువుగా ఉన్న కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రవాణ, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. జిల్లాలోని మొత్తం ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌటింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం అనువైన భవనాలు, గదులను పరిశీలించారు. లీకేజీలు, ఏమైనా ఉన్నాయా అన్నది క్షుణ్ణంగా పరిశీలించారు. తనవెంట ఉన్న ఆర్‌అండ్‌బి ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ సాఫిగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ మరియు జోనల్ కమిషనర్, పంకజా, డిసిపి సాయిశ్రీ, ఏఈఆర్‌ఓ, హయత్‌నగర్ డిసి రవీందర్, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యామా వ్యూహం ఫలించేనా?

**యాచారం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీలో డీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి టికెట్ దక్కించుకుని ఓడిపోయిన అనంతరం పార్టీ వీడి బిఆర్‌ఎస్‌లో చేరి సాధించిందేమీ లేదని ఆయన అభిమానులు విస్తుపోతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గలో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించిన ఆయనకు పార్టీ అధిష్టానం మాయమాటలు చెప్పి బుజ్జగిస్తున్నట్లు భావిస్తున్నారు. మునిగిపోయే నావలో ప్రయాణిస్తున్నారని ఆయన అనుచరులు భావిస్తున్నారు. జిల్లా అధ్యక్ష భాద్యతలు అప్పగించినా అందులో ఏమీ ఉండదని గౌరవం, ఖర్చులే ఉంటాయని అంతకు మించి ఏమీ ఉండదని పేర్కొంటున్నారు. సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ నడుచుకున్న ఆయన నేడు బిఆర్‌ఎస్‌లో ఆశించిన విధంగా ఫలితాలు అందకపోవడం ఎంతో భాదాకరమని అంటున్నారు. పొరుగు నియోజకవర్గాల్లోని కల్వకుర్తి నియోజకర్గంలో ఉప్పల వెంకటేష్‌కు మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా భాద్యతలు అప్పగించారు. ఇతర జిల్లాల్లో అసమ్మతులైన మాజీ మంత్రి తాటికొండ రాజయ్యకు రైతుబంధు సమితి రాష్ట్ర చైర్మన్ పదవిని అప్పగించారు. టిఎస్ఆర్‌టిసి చైర్మన్ జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని నియమించారు. ఎంబీసీ చైర్మన్‌గా నందికొండ శ్రీధర్‌ను నియమించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీసీ వర్గాల దమ్మున్న లీడర్ క్యామా మల్లేష్‌కు ఎలాంటి పదవి ఇవ్వబోతున్నారని ఆయన అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అయినా ఒక వెలుగు వెలిగి టిఆర్‌ఎస్‌లో నేడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయనకు తగ్గట్టు మంచి పదవి ఇవ్వాలని ఆయన అభిమానులు, అనుచరగణం, టిఆర్‌ఎస్ శ్రేణులు, బీసీ బహుజన నాయకులు భావిస్తున్నారు. తూతూ మంత్రంగా దాటవేతగా జరుగుతుందా లేదా ఆయనకు బంగారు భవిష్యత్ ఉంటుందా అని రాబోవు రోజుల్లో అని పలువురు ఆసక్తికరంగా నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.



మంత్రి కెటిఆర్‌తో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, ఎంపి రంజిత్‌రెడ్డి(ఫైల్‌ఫోటో)

# వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో హోమ పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, అక్టోబర్17, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల రెండవ రోజు శ్రీవాసవిమాత శాఖాంభరిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. నిత్య పూజలు, హోమాలను నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తూ భక్తులు ఎక్కడ అసౌకర్యానికి గురికాకుండా తగిన చర్యలు చేపడుతున్నారు. ఆలయ పూజారులు శీనయ్య, దినేశ్‌శర్మ, గురూజీల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్యపూజలు, ఉత్సవ ప్రత్యేక పూజలు గావించారు. ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ట్రస్టీ ఉపాధ్యక్షుడు బికుమాండ్ల పాండయ్యగుప్త, ప్రధానకార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మగుప్త, కోశాధికారి బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, పాపిశెట్టి రాము, కొత్ర మల్లేశ్, వర్తక సంఘం అధ్యక్షుడు కండెపాండురంగయ్య, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కండె సుమన్, కండెసాయి, పాపిశెట్టి అరవింద్, కొర్వి వెంకటయ్య, మంచనిరాజు, అర్థం కిషోర్, నర్సింహ్మగుప్త, మంచుకొండ విష్ణువర్ధన్, శ్రీనుగుప్త, కర్నాటి సురేష్, విజయ్‌గుప్త, సామల వెంకటేశ్‌గుప్త, బికుమాండ్ల సుధాకర్‌గుప్త, జూలూరి సతీష్‌గుప్త, పావని, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 16,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ఎదిర, కాస్లాబాద్, చింత కుంటతాండ సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్,హారినాయక్‌లతో పాటు, కొంత మంది వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై విరక్తి చెంది తమ పార్టీలో కలుస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు వుంటుందని ఆయన పెర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. అంజనేయులు, నర్సింహులు, రాంచంద్రయ్య, యాదయ్య, కృష్ణయ్య, సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## కరుణించమ్మా...కనక దుర్గమ్మా...

### -దుర్గామాతకు పూజలు చేసిన వీర్లపల్లి



వీర్లపల్లి గ్రామంలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్

**నందిగామ అక్టోబర్16,ప్రభాతవార్త :** దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకలు నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో కనుల పండువగా ప్రారంభమైయ్యాయి.వీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ చిందం రాములమ్మ ఆధ్వర్యంలో నెలకొల్పిన కనక దుర్గా అమ్మవారికి ఆదివారం రాత్రి షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు.వేడుకల మొదటి రోజు అమ్మవారు స్వర్ణకవచాలకృత ఆలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలందరిని కంటికి రెప్పలా కాపాడాలని,అమ్మవారి కరుణా కృపా కటాక్షంతో ఆయురారోగ్యాలు ,ఐష్టైశ్వరాలు ప్రసాదించమని వేడుకున్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం వరించేలా దీవించమని వేడుకున్నారు.ఈ పూజలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమారస్వామి గౌడ్,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ గౌడ్,వీర్లపల్లి సర్పంచ్ తనయుడు నర్సింలు, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య,మంకాల శ్రీశైలం,శ్రీను,సతీరాం,బుగ్గ శ్రావణ్,బొమ్మగల్ల నర్సింహ్మ,తడకల జంగయ్య,మాణిక్యం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను బిజెపి ప్రభుత్వం మోసం చేసింది

### -దళితుల ఆశాజ్యోతి కృష్ణన్న పాదయాత్రను విజయవంతం చేయాలి

### -ఎమ్మార్పిఎస్ నియోజకవర్గం నాయకులు పిలుపు



చాకలిధనిగుట్ట తండాలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**నందిగామ అక్టోబర్16,ప్రభాతవార్త :** కేంద్రంఓలని బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని ,వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని షాద్‌నగర్ ఎమ్మార్పిఎస్ ఇంచార్జ్ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ,ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు బుర్ర రాంచెంద్రయ్య మాదిగలు డిమాండ్ చేశారు.సోమవారం నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండాలో వారు మాట్లాడుతూ...ఎస్సి రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తూ ఈనెల 7న అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం నుంచి చేస్తున్న మహాపాదయాత్రను దిగ్విజయం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. మాదిగల బ్రతుకుల్లో వెలుగులు నింపేందుకు మంద కృష్ణ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.తెలుగు నేల మీద సామాజిక ప్రజాస్వామిక ఉద్యమాల్లో మందల కృష్ణ మాదిగ పోరాటం మరువలేనిదన్నారు.మహాపాదయాత్ర మిడ్జిల్ చెరుకుందని, నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగ విశ్వరూప మహా బహిరంగ సభను కనివిని ఎరుగని రీతిలో ఎమ్మార్పిఎస్ ,ఎంఎస్‌పి నాయకులు,కార్యకర్తలు,కొదమ సింహాలా కదిలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ముగిసిన జోనల్ స్థాయి క్రీడలు



**మొయినాబాద్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో జరుగుతున్న 9వ విఐబి జోనల్ స్థాయి పోటీలు విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. క్రీడల ముగింపు సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్)పార్వతీ దేవి విజేతలను అభినందించి వారికి షీల్డులను అందజేశారు. రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వెంకటేష్ విజేతలను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజేతలుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ క్రీడాధికారి ఉదయ్ భాస్కర్, ఫిజికల్ డైరక్టర్ ఆదిబాబు, క్రికెట్ కోచ్ విష్ణు, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్, పిఈటి నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శౌరిరాజు, ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

### యాచారంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**యాచారం, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి సమగ్ర అభివృద్ధి జరగనుందని పేరొ్కన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మండల సమగ్ర అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ భాష, సర్పంచ్‌లు, ఎంపి టీసిలు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ సేవకుడిని...ఆశీర్వదించండి..

### - ఎన్నికల ప్రచారం మొదలెట్టిన అంజన్న



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, అక్టోంబర్ 16 (ప్రభాతవార్త) :** మీ సేవకుడిని నేను... ఆశీర్వాదించండి... మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని బైర్‌ఖాన్‌పల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ఉదయం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ్మ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆయన పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైర్‌ఖాన్‌పల్లి గ్రామంలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే చేసే అభివృద్ధి గురించి వివరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలను మభ్యపెట్టి కష్టాల పాలు చేసే పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు మాయ మాటలతో బూరిడి కొట్టించడానికి వస్తారని అలాంటి వారిని నమ్మొద్దని ఆయన వివరించారు. గత రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూడండి... కారుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో గడిచిన 9 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, మళ్లీ ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరో సారి పట్టం కట్టాలని ఆయన కోరారు. ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### -ఎంఎంసి చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి పిలుపు



అకులమైలారం గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**కందుకూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటేనే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జరుగబోయే సార్వత్రిక ఎన్నికల సమాయత్త కార్యక్రమంలో బాగంగా సోమవారం మండల పరిదిలోని ఆకులమైలారంగ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శంకరితిర్పతయ్య, సర్పంచ్ గొరిగె కళమ్మరాజుల ఆద్వర్యంలో జరిగినకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅథిదులుగా హజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సారద్యంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వలన అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఈ ప్రాంతం అభివృద్ధిలో దూసుకు పోతుంన్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు ప్రతి గడపకు చేరాయని సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెల్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైన ఉన్నదని రాబోయే రోజులు ఎంతో కీలకమైనవని ప్రతి కార్యకర్త ఇక సైనికునిగా పనిచేసి ప్రజల మన్ననలు పొంది సబితారెడ్డిని ఆశీర్వదించేలా చూడాలని దానిద్వారానేఈ ప్రాంతం పురోగమిస్తుందన్నారు. విపక్షాలవి అసత్య ప్రచారాలని వారుఅధికారంలో ఉన్న ప్రాంతాలలో అమలు చేయని పథకాలు ఇక్కడ అమలు చేస్తామని ప్రకటించడం హస్యాస్పదంగా ఉన్నదన్నారు. విపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇక్కడ ఇస్తున్న హామీలను అమలు చేసి ఇక్క ప్రజలకు బరోసా కల్పించాలని ఈ విషయాన్ని ప్రజలు విపక్షాలను ప్రశ్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పున్నబిక్షపతి, బిఆర్ క్రిష్ణ రాంభూపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కాకిదశరథ, ఎంపిటిసి కాకి రాములు, అనంద్, చంద్రశేఖర్‌రెడ్డి,సంధీశ్వర్, కృష్టారెడ్డి, ఎన్ సురేందర్‌రెడ్డి, బి రాజేంద ర్‌రెడ్డి, పొన్న అంజయ్య, రాంరెడ్డి, అచ్చనపాండు, సురేష్, బీరప్ప మల్లయ్య, అమరేందర్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణాలు చేయడం సరికాదు

### -వీర్లపల్లి శంకర్ మాట్లాడుతున్న భాష చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు

### -ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, సర్పంచ్ బాలయ్యలది వ్యవసాయ కుటుంబం

### -సంస్కారహీనంగా మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు

### -బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ

**కొత్తూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతున్న భాషను చూసి గ్రామాల్లో ప్రజలు అసహ్యించుకుంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు.వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయన కుమారులపై సిద్దాపూర్ బీఆర్ఎస్ నాయకుడు వడ్డే బాలయ్య పైచేసిన విమర్శలకు నిరసనగా ఎస్‌బిపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండె కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గౌరవమైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆయన కుమారులపై దిగజారి మాట్లాడుతున్నాడని తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎన్నో ఏండ్లుగా రాజకీయ జీవితంలో ఉండి మచ్చలేని నాయకుడిగా వెలుగొందడని చెప్పారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కుటుంబం వ్యవసాయం చేసి పైకొచ్చిందన్నారు. అలాగే బీఆర్ఎస్ సిద్దాపూర్ నాయకుడు బాలయ్య కుటుంబం కూడా వ్యవసాయ కుటుంబమేనన్నారు.వీర్లపల్లి శంకర్ ఎక్కడ వ్యవసాయం చేసి సంపాదించాడో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. వీర్లపల్లి శంకర్ అనవసరమైన మాటలు మాట్లాడకుండా తామేం చేస్తామో చెప్పాలని హితవు పలికారు. అంతకుముందు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య మాట్లాడుతూ.... తాము రాజకీయాల్లోకి వచ్చి 10 ఎకరాల భూమి పోగొట్టుకున్నామని చెప్పారు. సొంత నిధులతో గ్రామంలో దేవాలయాలను నిర్మించామన్నారు. సిద్దాపూర్‌లో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సీనియర్ నాయకుడు పెంటనోళ్ల యాదగిరి మాట్లాడుతూ... .తమ నాయకులపై అనవసరంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. స్థాయి దిగజారి మాట్లాడితే బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో తిరగనివ్వరని హెచ్చరించారు. ఇప్పటికైన ఆయన భాష మార్చుకుని హుందగా వ్యవమరించాలన్నారు. లేకపోతే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కడాల శ్రీశైలం, జంగయ్యయాదవ్, సిద్దాపూర్ జంగయ్య,పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్, గ్రామ అధ్యక్షుడు పాండు, మహేష్ తదితరులు ఉన్నారు.


# కాంగ్రెస్‌తోనే అబివృద్ధి సాధ్యం : ఉమా రాంమెహన్‌రెడ్డి



అయినాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఉమారాంమెహన్‌రెడ్డి.

**దోమ.అక్టోబర్ 16 ప్రభాతవార్త :** అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని వికారాబాద్ కాంగ్రెస్‌పార్టీ డిసిసిబి అధ్యక్షులు,పర్గి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి టి.రాంమెహన్‌రెడ్డి సతీమణి ఉమారాంమెహన్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు దోమ మండల పరిదిలోని అయినాపూర్ గ్రామములోకాంగ్రెస్‌పార్టీ అమలు చేయబోతున్న కార్యక్రమాలపై ఇంటింటి నిర్వహించారు.ఈ సందర్భముగ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అదికారంలోకి రాగానే ప్రతి ఇంటి మహిళకు నెలకు 2500 రూపాయలు,500 వందలకు వంటగ్యాస్,ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,రైతుభరోసా పథకం ద్వారా కౌలు రైతులతోపాటు సంవత్సరానికి15వేల రూపాయలు,భూమిలేని నిరుపేద వారికి సవత్సరాని 12వేల రూపాయలు,అందించడం జరుగుతందని తెలిపారు.వరి పండించేరైతులకు ఇప్పుడున్న దరలతో పాటు అదనంగా క్వింటాలుకు 500రూపాయలు ఇవ్వడం జరుగుతుందని,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించడముజరుగుతందని అన్నారు.ఇల్లులేని వారికి ఇంటిస్థలం మరియు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు అందించడముతోపాటు,ఉద్యమకారులకు 250 చదరపు గజముల స్థలము ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.యువవికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్యాభరోసాకార్డు,ప్రతిమండలములో ఇంటర్‌నేషనల్ పాఠశాల ఏర్పాటు,వృద్దాప్య పింఛన్ ను4000 పెంపు,పేదలందరికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయలతో ఉచితంగా ఆసుపత్రిలో చికిత్స చేసుకునేందుకు కార్డులు అందించడము జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్1 అధ్యక్షులు సురేఖరెడ్డి,చౌడాపూర్ మండల అధ్యక్షురాలు సరిత, పావని, దోమ మండల యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి,శివారెడ్డిపల్లిసర్పంచ్ నరేందర్‌రెడ్డి,ఉపసర్పంచ్ చెన్నయ్య,సినియర్ నాయకులు ఆశన్నగౌడ్, జాఫర్, నల్లమైబు,బోయిని రఘు,వెంకటయ్య,సాయిలు,రాములు ,బాబు,పాల్గోన్నారు.

## వాహనాల దొంగ అరెస్టు



స్వాధీనం చేసుకున్న వాహనాలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలో పటు చోట్ల పార్క్ చేసి ఉన్న వాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని రెండు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో స్వాధీనం చేసకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ మైబెల్లి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి...ఇబ్రహీంపట్నంలో పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒ వ్యక్తి పత్రాలు చూపించకుండ పారిపోతుండగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు.ఆ వ్యక్తి యాచారం మండలం,గున్‌గల్ గ్రామానికి చెందిన మచ్చ మహేష్ (41)గా గుర్తించి విచారించగా రెండు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో దొంగలించినట్లుగా తెలడంతో వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.నింధితుడు మధ్యం, జల్సాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.క్రైమ్ కానిస్టేబుల్ నగేష్,చంద్రశేఖర్,మహిళా కానిస్టేబుల్ శ్రీలత తదితరులున్నారు.

### రూ.29 లక్షలు స్వాధీనం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.ఈ మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచాల్ రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా సరైన పత్రాలు లేకుండ ఆరు వేర్వేరు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న రూ.29లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఎస్ఐ రామకృష్ణ,సిబ్బంది నగేష్, కోటేష్,రవి,వెంకటేష్,జంగయ్య,బాబురావు తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్16,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన పోలే మల్లేష్ బైక్‌పై నుంచి పడి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగిరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అనుచరుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ యాదయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికల యాదయ్య,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్న హరి మోహన్ రెడ్డి,మనోహర్,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,పకీర బాల్‌రాజ్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో...

మల్లేష్ మృతి విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి బాధితుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు.ఆయన వెంట కాకి లక్ష్మమయ్య, దోరు బాయి జంగయ్య,బొదాస్ జంగయ్య,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాంమెహన్‌రెడ్డి

**దోమ.అక్టోబర్ 16 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగనే అందరికి న్యాయం జరుగుతందని పర్గి మాజి ఎమ్మెల్యేటి.రాంమెహన్‌రెడ్డి అన్నారు.సోమవారం నాడు దోమ మండల పరిదిలోని బాస్పల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తపులి జంగయ్య మృతి చెందముతో ఇంటికి వెళ్ళి భౌతి కదేహానికి నివాళులు అర్పించి,మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్బంగా ఆయన గ్రామములో పులిజంగయ్య కాంగ్రెస్‌పార్టీ కోసం ఎంతో పనిచేశాడనిఆయన మరణంతీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు లాల్‌క్రిష్ణ,డిసిసి కార్యదర్శి హన్మంతు,మదుకర్‌రెడ్డి, గ్రం థాలయ డైరెక్టర్ బంగ్లయాదయ్యగౌడ్,రిటైర్డ్ ఏఎస్ఐ అంతిరెడ్డి, బాస్పల్లి మాజిసర్పంచ్‌అనంతయ్య,శ్రీను,తదితరులు పాల్గోన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛంధ సంస్థల సేవలు అభినందనీయం : క్యామ మల్లేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్

**యాచారం, అక్టోబర్ 16 ప్రభాతవార్త** గ్రామాల్లో స్వచ్ఛంధ సంస్థల సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన అడాల వరలక్ష్మి గణేష్‌లు ఏవీజీ ఫౌండేషన్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన క్యామా మల్లేష్, నోముల కృష్ణగౌడ్, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ అడాల వరలక్ష్మి గణేష్‌లతో కలిసి ఫౌండేషన్‌ను ప్రారంభించి ఫౌండేషన్ కార్యక్రమాల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడంలో స్వచ్ఛంధ సంస్థల సేవలు ఎంతో అవసరమన్నారు. గ్రామంలో ఆడపిల్లలు పుడితే ఆర్థిక సహాయం చేస్తామని ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ అడాల వరలక్ష్మి గణేష్ ప్రకటించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ స్థాపించడం కోసం అడాల వరలక్ష్మి గణేష్ మంచి నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, భగవంతుడు వారి కుటుంబానికి అన్ని విధాలా మంచి కలిగేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి శివలీల రమేష్, మాజీ సర్పంచ్ పాశ్చ భాష, యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, ఏవీజీ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన అవుశాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నియమింపబడిన తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి,అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్ ఉన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రులు



తాళ్లపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**షాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** దేవీ నవరాత్రులను పురస్కరించుకుని షాబాద్ మండలంలోని తాళ్లపల్లి, షాబాద్, హైతాబాద్, కుమ్మరిగూడ,, మల్లారెడ్డిగూడ, సర్దార్‌నగర్, కేశవగూడ తదితర గ్రామాల్లో దేవీనవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 2వ శ్రీగాయత్రి దేవీ అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.

## బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీగా కృష్ణ



బర్క కృష్ణను సన్మానిస్తున్న నాయకులు

**షాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీగా బర్క కృష్ణ నియమితులైన సందర్భంగా సోమవారం కురుమ సంఘం వారు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు ఆధ్వర్యంలో సన్మానం చేశారు. మండల కోశాధికారిగా జంగయ్య నరేడ్లగూడ, ఇంచార్జీ సర్పంచ్ బర్క వెంకటేష్, కురుమ సంఘం సలహాదారులు బర్క సాయిలు, తెలంగాణ చైతన్యసమితి మండల కార్యదర్శి గడిల విఠలయ్య, సత్తయ్య, క్యామ సాయి, మండల కార్యదర్శి కందివరం శ్రీశైలం తదితరులు ఉన్నారు.

### విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి చేయూతనందిస్తాం : లయన్ నాగేశ్వరి

**మొయినాబాద్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తిస్తామని, అటువంటి వారికి విద్యాభివృద్ధి విషయంలో చేయూతనందిస్తామని లయన్ నాగేశ్వరి అన్నారు. ప్రతిభను ప్రదర్శించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి, ఉత్తమ స్థాయి వ్యక్తులుగా నిలవడానికి పేదరికం అడ్డుకారాదని తెలిపారు. చిలుకూరు గురుకులంలో జరుగుతున్న క్రీడాపోటీలను వీక్షించి విజేతలను అభినందించడం మాత్రమే కాకుండా క్రీడల్లో జాతీయ స్థాయికి చేరుకోవడానికి శిక్షణకయ్యే ఖర్చులను అందజేస్తామని అన్నారు. ఐఐటి, ఎంబిబిఎస్ సీట్లు సాధించిన గురుకుల విద్యార్థినీ, విద్యార్థులకు ఆ కోర్సు పూర్తయ్యే వరకు పూర్తి ఖర్చులను తామే భరిస్తామని లయన్స్ క్లబ్ తరపున తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పద్మావతి, అనిత పాల్గొని క్రీడా పోటీలను వీక్షించారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**ఆమనగల్లు, అక్టోబర్17, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సంక్షేమానికి పాతర పెట్టి, పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లు మండలంలోని చెన్నంపల్లి, పోలెపల్లి గ్రామాలలో పర్యటించి పార్టీ శ్రేణులతో కలిసి ఆరు గ్యారంటీల స్కీంలను ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని వివరించారు. ముఖ్యమంత్రి అసమర్థత మూలంగా రాష్ట్రంలో ఏఒక్క వర్గ ప్రజలు బాగు పడలేదని వివరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ నిర్లక్ష్యం, అసమర్థతతో కల్వకుర్తి నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏఐసీసీ ఆమోదంతో టీపీసీసీ రూపొందించిన మేనిఫెస్టోని పగడ్బంధీగా అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలతో పేద, మధ్య తరగతి ప్రజలతోపాటు మహిళల సంక్షేమానికి చేయూతనందిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోలెపల్లిలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డి

## మేము లోకల్ బిఎస్ రెడ్డి

- ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం
- భోజ్యానాయక్ తండాలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



గిరిజనులతో మాట్లాడుతున్న బుయ్యని

**బషీరాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మూడున్నర దశాబ్దాలుగా తాండూర్ ప్రాంతంలో రైతులకు సేవలు అందిస్తున్నామని, ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉన్నామని కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తమ ప్రత్యర్థి ఊహ తెలియని వయస్సులో ఉన్నప్పుడే తాండూర్ లో ఫర్టిలైజర్, రైస్ మిల్లు, ఆర్బిఎల్ పరిశ్రమలు నెలకొల్పి ఎంతోమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడ్డామని గుర్తు చేశారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధికి బాటలు వేద్దామని అన్నారు. సోమవారం బషీరాబాద్ మండల పరిధిలోని బోజ్యానాయక్ తండాలో వందమంది గిరిజనులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. తాము నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు. అధికార పార్టీ బెదిరింపులకు భయపడవద్దని తండా వాసులకు సూచించారు. దాడులకు, కేసులకు భయపెట్టాలని చూస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. నాలుగు నెలల క్రితం ప్రత్యర్థుల దాడికి గురై చేయి విరిగిన మహిళకు బిఎస్ రెడ్డి పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, గోపాల్ నాయక్, జైసింగ్ మండల నాయకులు శంకరప్ప, రాజవర్ధన్ రెడ్డి, యాలాల్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముగిసిన తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలల జోనల్ స్థాయి క్రీడాపోటీలు



క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు ట్రోఫీని అందజేస్తున్న పాఠశాలల కార్యదర్శి నవీన్ నికోలస్.

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామంలో ప్రిన్సిటన్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలల 9 వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు సోమవారం ముగిశాయి. క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలల కార్యదర్శి నవీన్ నికోలస్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో విజేతలుగా కావడానికి నిరంతర సాధనతో విజయాలు సాధించవచ్చని అన్నారు. క్రీడా పోటీల్లో అండర్ 14 విభాగంలో నార్సింగ్ పాఠశాలకు చెందిన ప్రణవి, అండర్ 17 విభాగంలో చేవేళ్ల పాఠశాలకు చెందిన వైష్ణవి, అండర్ 19 విభాగంలో జగద్గిర్ గుట్ట పాఠశాలకు చెందిన హంస ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీవోలు నాగ కల్యాణి, రజిని, డీసీవో సుధాకర్‌లతో పాటు ఉపేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా బడే సాబ్ నియామకం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ కాంగ్రెస్ గ్రామ మైనారిటీ సెల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ సల్మాన్‌ఖాన్ సోమవారం నాడొక ప్రకటనలో తెలిపారు. గ్రామ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా బడే సాబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఇమామ్, వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎస్‌డీ. సర్దార్, కార్యదర్శిగా జహంగీర్, సంయుక్త కార్యదర్శిగా అమీర్, కోశాధికారిగా ఎస్‌డీ. ఇస్మాయిల్, సభ్యులుగా నజీర్, అసఫ్ అలీ, సికిందర్, కరీమ్, షరీఫ్, మోహిన్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బి. బా స్కర్, ప్రధాన కార్యదర్శి భానుప్రకాశ్ గౌడ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

- పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి, తదితరులు

**పూడూరు. అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ విధించిన నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని పరిగి డిఎస్పి కరుణసాగర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జేకే ఫంక్షన్‌హాలులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవడానికి అన్ని పార్టీవారు సహకరించాలని కోరారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకుంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇరు పార్టీలవారు ఒకేరోజు కోరితే ముందుగా నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. ఎన్నికల కోడ్‌ను ప్రతిఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్రామయ్య, ఎస్ఐ గిరి, వివిధ పార్టీల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ద్యావరి విష్ణు అన్న యువసేన చేయూత

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణు అన్న యువసేన చేయూత నందించారు. పెద్దేముల్ గ్రామంలో అవ్వ పాండు మృతి చెందడంతో బాధిత కుటుంబానికి రూ. 5 వేలు, బోయిని బిచ్చప్ప మృతి చెందడంతో అట్టి కుటుంబానికి రూ. 5 వేలు, పెద్దేముల్ ఎస్‌సి కాలనీకి చెందిన చింకి నర్సిములు అనారోగ్యంతో బాధపడుతున్నందున వారికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం విష్ణు అన్న యువసేన సభ్యులు రవి, కిరన్, శేఖర్, నరేష్, అరున్, చిన్న, శ్రీకాంత్, జమీర్, ఖాదర్, రమేష్, అనిల్, అశోక్, రాములు, రాజు తదితరులు అందజేసారు. బాధిత కుటుంబాలకు ద్యావరి విష్ణు అన్న యు వసేన చేయూతనందించడంతో పలువురు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి



పూడూరు మండలం కండ్లపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, తదితరులు

**పూడూరు. అక్టోబర్ 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వికారాబాద్ జిల్లా డిసిసి అద్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి ధీమావ్యక్తం చేశారు. గడప గడపకు కాంగ్రెస్‌పార్టీ, పల్లెపల్లెకు రామ్మోహన్ అన్న అనే నినాదంతో పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి, మీర్జాపూర్ గ్రామాల్లో పాదయాత్రచేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి తొమ్మిదిన్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటి వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం, నిరుపేదలకు గతంలో ఇస్తామన్న ఇండ్లు, మూడెకరాల భూమి, రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ. 2 లక్షల కుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5లక్షలతో ఇళ్లను నిర్మిచి ఇస్తామని, ఉద్యమకారులకు ఇంటి స్థలం, యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసాకార్డు, తెలంగాణ ఇంటర్ నేషనల్‌స్కూల్, చేయూత ద్వారా రూ. 4వేల నెలవారి పించన్, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా పథకాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. మహలక్ష్మీ ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2 వేల 5వందలు, రూ. 500కేగ్యాస్ సిలిండరు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ఏటా రూ. 15వేలు రైతులు, కౌలు రైతులకు, రూ. 12వేలు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు రూ. 500 బోనస్ ఇస్తామని వివరించారు. పేదలకు పంచిన అసైన్‌మెంట్ భూములను రైతుల అవసరాలకోసం అమ్ముకునే విధంగా నిబంధనలు సవరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు, పూడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు కండ్లపల్లి శ్రీనివాస్, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, అబ్బాస్‌ఖాన్, అబ్రహం, అహ్మద్, సుభాష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్, బిజెపిల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిక**

పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి, మీర్జాపూర్ గ్రామాల నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు భారీసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిసిసి అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో మండల పార్టీ అద్యక్షుడు సురేందర్, జిల్లా పార్టీ ప్రదాన కార్యదర్శి కండ్లపల్లి శ్రీనివాస్‌ల అద్వర్యంలో పార్టీలో చేరిన పూడూరు పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, కండ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ సాంబయ్య, నర్సింలు, వార్డు సభ్యులు మల్లేష్, నాయకులు పూర్ణ చంద్ర, రాజు, మల్లేశం, వెంకటయ్య, లక్ష్మణ్, రాజు, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, సుగ్రీవులు, నయీం, అవినాష్‌లకు, మీర్జాపూర్‌కు చెందిన క్రిష్ణ, మొగులయ్య, జంగయ్య, సురేష్, యాదయ్య, అనంతయ్య, జంగయ్య, శ్రీనివాస్, మల్లేష్, నవిన్‌గౌడ్, చెన్నయ్య, నవీన్‌చారి, జనార్ధన్, శ్రీకాంత్, మహేందర్, సుధాకర్, లింగయ్య, శ్రీను తదితరులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేస్తారు : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పార్టీ అంటెనే క్రమశిక్షణకు మారుపేరని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం కందనెల్లి జీపీర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో మోటివేషనల్ స్పీకర్స్ డాక్టర్ గంప నాగేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మన్‌లచే నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు మనకు చాల ఉపయోగపడతాయని అన్నారు. ఎన్నికలలో ఎలా విజయం సాధించాలో చాల అంశాలను ఈ శిబిరం ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ప్రతి అంశాన్ని నోట్ చేసుకొని దాన్ని అమలు చేసుకోవాలని కోరారు. మన బిఆర్ఎస్‌పార్టీ అంటెనే క్రమశిక్షణ అని, మన ముఖ్యమంత్రి దేశము అశ్చర్య పోయేలా బ్రహ్మండమైన మెనిపెస్టొ విడుదల చేశారని అన్నారు. బంపర్ మెజార్టీతో కేసిఆర్ హ్యట్రిక్ సిఎం కావడం పక్కా అని అన్నారు. మోటివేషనల్ స్పీకర్స్ గంప నాగేశ్వర్‌రావు, లక్ష్మన్‌లచే నిర్వహించిన శిక్షణ తరగతులతో తాండూరు నియోజకవర్గంలో కొత్త జోష్‌తో ముందుకు తీసుకెళ్ళి కనివిని ఎరుగని రీతిలో బంపర్ మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. శిక్షణ శిబిరానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# రేవంత్‌రెడ్డి విజయానికి సమిష్టిగా కృషి చేద్దాం

-కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో ప్రజల్లో భరోసా
-మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్



కాంగ్రెస్ నాయకులకు 6 గ్యారెంటీ కార్డులను అందిస్తున్న మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 16ప్రభాతవార్త:** కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విజయానికి సమిష్టిగా కృషి చేద్దామని మున్సిపల్ చైర్మేన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యుసుఫ్, నందారం ప్రశాంత్‌లు అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ 6 గ్యారెంటీ కార్డులను నాయకులకు అందజేశారు. అనంతరం కొడంగల్ మున్సిపల్‌లోని పలు వార్డులతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాయని, ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలండర్‌లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు పెట్టుబడి సహయం పెంపు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తదితర పథకాలు గత ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీల్లో నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ చేయకపోగా ప్రస్తుతం ఎన్నికల తరుణంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ కార్డులనే కాపీ కొట్టిందని విమర్శించారు. ఈ సారి ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి విజయంతో కొడంగల్‌కు మహర్దశ రానుందని, కొడంగల్ నియోజకవర్గ రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. ఇందుకుగాను ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మండల పరిధిలోని పెద్దనందిగామ, ఆలేడ్, రుద్రారం, అంగడిరైచూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడంగల్ నయ్యూం, సోమశేఖర్, ఆసీఫ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, తార్యానాయక్, దాము, రాము పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడం అందరి బాధ్యత

-తాండూరు డిఎస్‌పి శేఖర్‌గౌడు



సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడు

**యాలాల అక్టోబరు 16, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడం ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియామవాలికి లోబడి వ్యవహరించాలని ఆయన సూచించారు. సోమవారం యాలాల పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగ డిఎస్పీ ఎన్నికల నియమ నిబంధనలను కూలంకుశంగా అందరికీ వివరించారు. నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేలాచూడడం పోలీసులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకలు, పౌరులదికూడా భాధ్యత అని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నియామాలుకేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిసొందన్నారు. అందరూ సహకరించి ఎన్నికలు సజావుగా, ప్రజాస్వామ్య బద్దంగా జరిగేలా చూడాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు రూరల్ సిఐ రాంబాబు, ఎస్ఐ అరవిండ్, వివిధ పార్టీల నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అసెంబ్లీ బరిలో ఎంఐఎం పార్టీ

**కొడంగల్, అక్టోబర్ 16ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్దానానికి ఎంఐఎం పార్టీ పోటీ చేయడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ అద్యక్షులు ఎస్కే. గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు త్వరలోనే ఎంఐఎం పార్టీ అభ్యర్దిని అదిస్టానం ప్రకటిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి ఎంఐఎం పార్టీ సిద్దాంతాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎండీ. ముర్తుజా, షేక్ రుమాన్, ఎండీ. అర్షద్, ముస్తాఫా, సర్తాజ్, అజార్, జఫర్‌ఖాన్, అబీద్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం పార్టీ నాయకులు

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీనే



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.

**తాండూరు, అక్టోబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీనే అని.. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల జీవితాలకు వెలుగు దీపాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ మాయమాటలను ఇన్నాళ్లపాటు ఓర్చుకున్నామని, ఇప్పుడు ఆ ప్రసక్తే లేదని ప్రతి కార్యకర్త తెగేసి చెప్తున్నారని అన్నారు. సోమవారం తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వినోజ్‌దీన్, శ్యామ్‌కుమార్, రాజు, గౌషోద్దీన్, మల్లారెడ్డి, అబ్దుల్ రహీమ్, కె. గోపాల్, లక్ష్మణ్‌గౌడ్, యండి సికిందర్, కుమ్మరి రమేష్, నారాయణ, అంబ్రేష్‌తో పాటుపలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సింలు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతో మంది పేదకుటుంబాలలో కాంగ్రెస్ పార్టీ వెలుగులు నింపిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యాంరెంటీ పథకాలు ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నాయని తెలిపారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫాం అందుకున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



బీఫాంను అందుకుంటున్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సిఎం కెసిఆర్ చేతుల మీదుగా నగరంలోని తెలంగాణ భవన్‌లో భీ ఫాంను అందుకున్నారు. ఎన్నికల్లో గెలిచి రావాలని శుభాకాంక్షలు తెలిపా రు. తనకు టిక్కెట్ కేటాయించినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ రోజు శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం



దుర్గామాత నూతన కమిటీ సభ్యులు. మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్, అక్టోబర్16, ప్రభావార్త ః** బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో నవరాత్రులలో భాగంగా రెండవ రోజు దుర్గామాత శ్రీ గాయత్రిదేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి మండపాల దగ్గర భక్తులు, చిన్నారులు, మహిళాలలు, గ్రామపెద్దలు ఆనందంతో ఆటపాటలు ఆడిపాడారు. తుంకిమెట్ల గ్రామంలో దుర్గామాత నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, కృష్ణ, యువకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలపై ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బొంరాస్‌పేట్, అక్టోబర్16, ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు గురించి బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట, ఏర్పుమళ్ళ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ తాలుక బ్లాకు అధ్యక్షులు అధ్యక్షులు జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి పార్టీ నాయకులు పాల్గోని ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇంటింటి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన ఉందని వారు తెలిపారు. కాంగ్రేస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి నరసింహనాయుడు, మాజీ సర్పంచ్ బందెయ్య, ఎచ్ఎం బాబ, రామయ్య, సుభాన్, వెంకటయ్య, అంజయ్య, శ్రీనివాస్, నాయకులు, పాల్గోన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా అమ్జద్‌ఖాన్ ఏకగ్రీవ ఎన్నిక



అమ్జద్‌ఖాన్‌ను సన్మానిస్తున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి తదితరులు

**పూడూరు. అక్టోబర్ 16, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడుగా అమ్జద్‌ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో మండల పార్టీ అద్యక్షుడు సురేందర్ ముదిరాజ్ అమ్జద్‌ఖాన్‌కు నియామక పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపార్టీ అద్యక్షుడుగా నియమితుడైన అమ్జద్‌ఖాన్ మాట్లాడుతూ తనను నమ్మి పార్టీ పదవి ఇచ్చిన జిల్లా, మండల పార్టీ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపి, గ్రామంలో పార్టీ అబివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లింగప్ప, సుధాకర్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



పోటోరైటప్: ఆర్థిక సహయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** అంత్యక్రియల కోసం భాధిత కుటుంబాలకు ఆయా పార్టీల నాయకులు ఆర్థిక సహయం అందజేసారు. పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో చెంగోల్ యాదగిరి మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి రూ. 6 వేలు నాయకులు పొట్టిపల్లి అజయ్‌రెడ్డి, గోవర్ధన్, బందెష్, శివానందరెడ్డి, నర్సిములు, రామక్రిష్ణ, శ్రీనివాస్. మల్లప్ప, శ్రీను ద్వారా అందజేసారు. అదే కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కార్యాకర్తల ద్వారా రూ. 5 వేలు అందజేసారు. పెద్దేముల్ గ్రామంలో అవ్వ పాండు మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ద్వారా జడ్‌పిటిసి దారాసింగ్ మృతుడి కుటుంబానికి రూ. 5 వేలు నాయకులు ఎల్లారెడ్డి, డివై నర్సిములు, డాక్టర్ రమేష్, రాజు, ముజీబ్ ద్వారా అందజేసారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కొడంగల్, అక్టోబర్ 16ప్రభాతవార్త:** కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. నేత్ర వైద్యులు డాక్టర్ హరినాథ్‌నెహ్రు అద్వర్యంలో నిర్వహించిన నేత్ర చికిత్సా శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. కాగా కంటి శుక్లాలు ఉన్న సుమారు 20మందికి ఆపరేషన్‌ల నిమిత్తం మహబుబ్ నగర్‌లోని కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి హజరై మాట్లాడారు. లయన్స్‌క్లబ్ అద్వర్యంలో ప్రతినెల ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తు ఉచితంగా మందులు, కళ్ళ అద్దాలు అందించడంతో పాటు కంటి శుక్లాలు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా ఐఓఎల్ అపరేషన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు దాసప్పయాదవ్, శివరాజ్‌పాటిల్, శ్రీనివాస్‌గౌడ్, మురారి వశిష్ట, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్ తదితరులు పాల్గొన్నారు.




శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్యులు